సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 29 డిసెంబర్ 2023 : పేజీలు 10

# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

## -నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును గురువారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్

మిగతా 2లో

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

# విద్యార్థులను ప్రోత్సహించాలి

**-విద్యార్థులు భావిభారత శాస్త్ర వేత్తలుగా ఎదగాలి**

**-రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో**

**- ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి..**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:**మన ఆలోచనలే.. మన ఆవిష్కరణలు" అని ఆటవిక జీవనం నుండి పరిణమించిన మానవిక వికాసమే " విజ్ఞానం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. గురువారం స్థానిక మరియాపురం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల నందు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి, ఎస్సిఇ ఆర్టి ప్రతాప్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కత్తిరించి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌ను కడప నగరంలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు ఒక పండగ రోజు అని విద్యార్థి దశలో తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఒక సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం అంటే పాఠశాలల్లో గాని ఆ నగరంలో ఒక పండగ వాతావరణం ఉండేదని అన్నారు. అలాంటిది ఈ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శన కడప నగరంలో నిర్వహించడం సంతోషకరమై న విషయమని అన్నారు. పెద్ద సంఖ్యలో ఈ రాష్ట్రస్థాయి సైన్స్ ఫేయిర్ ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు హాజరు కావడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయి నుండి కూడా విద్యార్థినీ విద్యార్థులు తమ తమ ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు రావడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలన్నీ కూడా సైన్స్ పైనే ఆధారపడి ఉన్నాయని, పూర్వ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని ఈ ప్రదర్శనకు వచ్చిన విద్యార్థుల ఆవిష్కరణలను అభినందించాలని చెప్పారు. సివి రామన్, ఏపీజే అబ్దుల్ కలాం వారిని ఆదర్శంగా తీసుకొని మనమందరం ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇక్కడ ఉన్న విద్యార్థులు అందరూ రాబోవు రోజుల్లో అసలు వ్యక్తులుగా ఎదగాలని

మిగతా 2లో



## భూసేకరణ పనులు

# వేగవంతం చేయండి

## -జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** పేదలకు భూ పంపిణీ చేసేందుకు భూసేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తహసిల్దార్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోనీ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, భూ సేకరణ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని పేదలందరికీ అసైన్మెంట్ భూములు పంపిణీ చేసేందుకు జనవరి 3వ తేదీ లోపల భూసేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. వాగులు, వంకలు, కొండలు, గుట్టలు, కాకుండా వ్యవసాయానికి ఉపయోగపడే భూములు గుర్తించాలని తహసిల్దార్లకు సూచించారు. భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఎప్పటికప్పుడు తహసిల్దార్లకు సూచనలు జారీ చేయాల న్నారు. జనవరి 3వ తేదీ లోపల సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి అసైన్మెంట్ భూములు గుర్తించి నివేదిక తమకు పంపాలన్నారు. కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయరాదని తహసిల్దార్లకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, ఆర్డీవోలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, తహసిల్దార్‌లు, సర్వేయర్లు పాల్గొన్నారు.



వివరాలు 6లో

కోటి రూపాయల వ్యయం ఫలితం శూన్యం

ఘనంగా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం



వివరాలు 4లో



వివరాలు 8లో

రానున్నది టిడిపి ప్రభుత్వమే

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

## - కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి గౌరవవందనం



**వేంపల్లె మేజర్ న్యూస్:**జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, గౌరవవందనం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద పార్టీ కాంగ్రెస్ అన్నారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, నెహ్రూ, పటేల్, నీలం సంజీవరెడ్డి, ఇందిరాగాంధీ, సోనియాగాంధీ తదితర లాంటి గొప్ప నాయకులు కాంగ్రెస్ పార్టీని నాయకత్వం వహించారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, నవ భారత నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అనంతరం విధ్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధృవకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగధనుల పార్టీ అని, ఆ పార్టీలో ఉండడం నిజంగా గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, సుబ్బరాయుడు, బద్రీ, రాఘవయ్య, పీరుబాషా, మాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను పరిశీలించిన జె సి



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** గ్రామీణ క్రీడాకారుడు దేశానికి అందించాలని ముఖ్యవుద్దేశంతో పభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన ఆడుదాం ఆంధ్ర క్రర్యక్రమాలను ప్రారంభించిన క్రమంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్నా క్రీడాలను జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ పరిశీలించారు. క్రీడాకారులకు ప్రథమ చికిత్స సామాగ్రి, త్రాగునీరు, స్కోర్ బోర్డు తదితరఅంశాలపై మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ను అడిగి తెలుసుకున్నారు.క్రీడాకారులకు ఎక్కడ ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా, క్రీడాకారులకు సదుపాలను సమకూర్చాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట మండల తాహాశిల్దార్ నాగేశ్వరరావు, ఆయా సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



**చక్రయా పేట మేజర్ న్యూస్:**చక్రయా పేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లో గురువారం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పులివెందుల మండలం బసిరెడ్డిపల్లి వాస్తవ్యులు కీ.శే. కలంకుంట్ల ఆదినారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారులు లక్ష్మీనారాయణ రెడ్డి ధర్మపత్ని లక్ష్మీకాంత, రఘునాథ రెడ్డిధర్మపత్ని విజయలక్ష్మి కుటుంబ సభ్యులు 1,01,116 రూపాయలు విరాళం అందజేశారులి వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై పన్నుల భారం మోపడం దారుణం

**-కిషోర్ కుమార్ రెడ్డి**

**పీలేరు మేజర్ న్యూస్:**అన్నమయ్యజిల్లాపీలేరు ప్రజల్లోకివెళ్లి ప్రజాబలంతో గెలిచే ధైర్యంలేక దొంగ ఓట్లు సృష్టించి అక్రమాలకు పాల్పడి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్న జగన్ రెడ్డి జిమ్మిక్కులు ఇక చెల్లవని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.ఆయన పీలేరు పట్టణంలో పాత బస్టాండ్,నెహ్రూ బజార్,బ్రాహ్మణ వీధి పలు చోట్ల బాబుషూరిటీ- భవిషత్తుగ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని 2024 ఎన్నికల్లో టీడీపీ ప్రవేశపెట్టిన మ్యాని ఫెస్టోలోని సంక్షేమ పదకాలు ప్రజలకు వివరించారు.ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు, నిత్యావసరాలు,ఇంటి పన్ను,చెత్తపన్నుల భారం ప్రజలపైమోపి వ్యవస్థలను సర్వనాశనం చేసిమరోసారి తప్పుడు మార్గంలో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న జగన్ రెడ్డి ఆటలు ఇక సాగవని,జగన్ రెడ్డి పాలనంతా ప్రజల్ని దోచుకోవడం,తాడేపల్లిలో దాచుకోవడమేనని అన్నారు.పీలేరు పట్టణంలో కిషోర్ కుమార్ రెడ్డి రాకతో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ ప్రచారం జోరందుకుంది.ఆయనతోపాటు టీడీపీ,జనసేన నాయకులు, మహిళా సంఘాలు పాల్గొని పట్టణంలో నినాదాలతో హోరెత్తించారు. ఆయనతోపాటు పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్ కార్యకర్తలతో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనికిషోర్ కుమార్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు,జనసేన నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు మొత్తంగా 4893 బియులు, 4220 సియూలు, 4847 వివి ప్యాట్ లు వచ్చాయని వీటన్నిటిని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే మొదటి దశ తనిఖీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందులో 4817 బియూ లు బాగున్నాయని, 76 డిఫెక్ట్ వచ్చాయని, అలాగే 4140 సీయూలు బాగున్నాయని, 80 డిఫెక్ట్, అదేవిధంగా 4770 వివి ప్యాట్ బాగున్నాయని, 77 డిఫెక్ట్ ఉన్నట్లు తెలిపారు. డిఫెక్ట్ ఉన్న బియులు, సియులు, వివి ప్యాట్ లను తిప్పి పంపడం జరిగిందని పేర్కొన్నారు. ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత పట్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓ రంగస్వామి, తాసిల్దార్ ప్రేమంత్ కుమార్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ కృష్ణమోహన్, టిడిపి భాను గోపాల్ రాజు, బిజెపి శివప్రసాద్, బీఎస్పీ యుగంధర్, జనసేన రియాజ్, ఐయూఎంఎల్ ఎస్ఎస్ భాష తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించాలి



**(మొదటి పేజీ తరువాయి)**అన్నారు. ఆ దిశలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని, ముఖ్యమంత్రి గారి ఉద్దేశం కూడా ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదవాలని, చదువుకు పేదరికం అడ్డుకాకూడదని అన్ని ప్రభుత్వ పాఠశాలలను రివెండ్ చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వాలలో విద్యారంగానికి నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్ద పీట వేసి సమూల మార్పులు తీసుకురావడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం అనేక పథకాలు ప్రజల చెంతకు తీసుకురావడం జరిగిందని ఇందులో అమ్మఒడిన పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుందని చెప్పారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలన్నీ మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మక ఆలోచన విధానాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతిభ పాట వాలను వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కడప నగరంలో నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, విద్యార్థులు తమ విద్యలో సాధన చేస్తూ సృజనాత్మక ఆలోచన విధానం పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతి పేదవాడు ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ఆలోచించి ఫీజు రియంబర్స్మెంట్ పథకంను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తండ్రిని ఆదర్శంగా తీసుకొని తనయుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడు కూడా ఉన్నత స్థితికి ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థిలో సృజనాత్మక ఆలోచనలు ఉండాలని విద్యార్థులు నాణ్యత కలిగిన నైతిక విలువలు కలిగిన ఏమైనా విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి,ఎస్ సి ఇ ఆర్ టి ప్రతాప్ రెడ్డిల చేతుల మీదుగా రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శన గదులను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. ప్రదర్శనలో ఉంచిన ప్రదర్శనలపై విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, రాష్ట్ర ఉద్యాన శాఖ రహదారులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఎంఈఓ నారాయణ, ఇతర అధికారులు, కార్పొరేటర్ షేక్ మొహమ్మద్ షఫీ, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి అహమ్మద్, ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు, 26 జిల్లాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంతో విసిగిన జనం

**-అమీర్ బాబు, లక్ష్మీ రెడ్డి..**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:**రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రజలపై పెట్టిన భారంతో ప్రజలు విసుగు చెంది ప్రభుత్వాన్ని ఎప్పుడు సాగనంపాల అనే విధంగా ప్రజలు ఎన్నికల కొరకు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లి లక్ష్మీ రెడ్డిలు అన్నారు. గురువారం నగరంలోని 22 డివిజన్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ చంద్రబాబు రాష్ట్రానికి అవసరమంటూ ప్రజలకు వివరిస్తూ డివిజన్లో తిరిగారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమను స్వాగతిస్తూ ఎప్పుడు ఎలక్షన్ వచ్చినా చంద్రబాబును గెలిపించుకుంటామంటూ భరోసా ఇస్తున్నారన్నారు. వైసిపి అనేక విధాల పన్నుల రూపంలో వేధిస్తుండడంతో ప్రజలు విసిగిపోయారని తెలిపారు.ఏ డివిజన్లో చూసిన రోడ్లు డ్రైనేజీ సమస్య అధికంగా ఉందన్నారు. ఆరోగ్యానికి గురవుతున్నామని తెలిపారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు కుటుంబాలకు భరోసా ఇస్తున్నాయని తెలిపారు. నారా లోకేష్ పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేశారన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గౌస్ సలీం, మాలిక్, తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, జయరామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, మైనార్టీ నాయకులు నాసర్ అలీ, ఇమ్రాన్, నాగేంద్ర నాయుడు, రవి, శంకర్, యాదవ్, మురళీమోహన్ రెడ్డి, మామిళ్ళ శివ, మాజీ సర్పంచ్ వెంకటేష్, చిన్న గురయ్యా, పాలగిరి రసూల్, వెంకట నారపురెడ్డి, శిలాస్, రాజ్, సురేంద్ర, గౌస్, రాజు, వెంకటనాద్ రెడ్డి, గురయ్యా, ఇలియాస్, శ్రీనివాసులు, శేషయ్య, మహిళా నాయకురాలు బీదొల్ల స్వర్ణలత, చిప్పగిరి మీనాక్షి, అరుణ, మాధవి, అమరావతి, మల్లేశ్వరి, దేవి, నిర్మల డివిజన్లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 15 కుటుంబం టిడిపిలో చేరిక

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండల పరిధిలో గల మైలవరం మండలం పొన్నం పల్లె గ్రామం లో పర్యటించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బ రామిరెడ్డి గ్రామంలో పర్యటించారు అనం తరం సర్వమతలపార్థం చేసిన అనంతరం ఎస్సీ కాలనీలో పర్యటించిన భూపేష్ రెడ్డి భూపేష్ రెడ్డి సమక్షంలో 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారు ప్రభాకర్, నడిపి ఓబులేసు, చిన్న ఓబులేసు, ఇస్రాయిల్, పగులయ్య, రమేష్, ఓబులమ్మ, నాగరాజు,ఏసోబు, తదితర కుటుంబాలు పార్టీలో చేరినారు. పాపిరెడ్డి, కొండయ్య, రాయల్ కిరణ్, ఆంజనేయులు, దస్తగిరి, రాజా, ఓబులేసు, మహేష్, బాల గంగరాజు, మునిరెడ్డి, గూడెం రవీంద్రారెడ్డి, నాగేష్, సుబ్బరాయుడు, శేషయ్య, పోలయ్య, నాగన్న, స్వామి దాసు, ఇసాక్, అర్జున్, గురువయ్య,బాల వెంకటేష్,రాజారెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు వితరణ అందజేసిన పాముల



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** పారిశుద్ధ్య కార్మికులు వారి సమస్యలపై చేస్తున్న నిరసనలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాముల బ్రహ్మానంద రెడ్డి కార్మికులకు 5000 రూపాయలు వితరణ చేశారు గురువారం స్థానిక మాస్టర్ పాయింట్ ఆవరణంలో కార్మికులు చేస్తున్న వారి సమస్యల పైన నిరవధిక దీక్షను చేస్తున్నారు అయితే నిత్యావసర సరుకులు విపరీతంగా పెరగడంతో కార్మికులు ఇబ్బంది పడకుండా వారికి ఆర్థికంగా తన వంతు సాయం చేసినట్లు ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ ఇబ్బందులు కూడా బుద్ధి అనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ శీనన్న నాయకులు బ్రహ్మానందరెడ్డి ఐదువేల రూపాయలను వారికి వితరణ కింద అందజేశారు మున్సిపల్ కార్మికులు అనేక రకాలుగా మున్సిపాలిటీలో కష్టాలు చేసి వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని వారు చేసిన దీక్షలకు మద్దతు ప్రకటించి ఆర్థికంగా మాదుకున్నారు ఈ కార్యక్రమంలో వెంకటస్వామి సిపిఐ నాయకులు మరి ప్రకాశం మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష శాస్త్రంపై విద్యార్థిని లకు క్షేత్ర స్థాయిలో అవగాహన



**సిద్దవటం మేజర్ న్యూస్:** మండలకేంద్రమైన సిద్దవటంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళశాల కుచెందిన సెకండ్ ఇయర్ విద్యార్థినీయులకు వృక్ష శాస్త్రంపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించినట్లు వృక్షశాస్త్రం అధ్యాపకుడు డాక్టర్ హరికొండయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థినీలను క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సిద్దవటం పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ పొలాలు, మట్టిరాజుల కోట వంటి ప్రదేశాల్లో పర్యటించి అక్కడ పెరిగే వివిధ రకాల ఆయుర్వేద మొక్కలను పరిశీలించామన్నారు. విద్యార్థినులకు ప్రాక్టికల్స్ పరీక్షల్లో నిమిత్తం కొన్ని ఔషద మొక్కలను, కొమ్మలను హెర్బేరియం కోసం సేకరించారన్నారు. వృక్ష శాస్త్రం గురించి తరగతి గదిలో విని ప్రకృతిలో మొక్కలను పరిశీలించడం వలన సబ్జెక్టు మీద బాగా అవగాహన కలిగిందని విద్యార్థులు తమ అనుభవాన్ని తెలియజేశారన్నారు. ఈ నాలెడ్జ్ వారికి వార్మిక పరీక్షల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధ్యాపకులు హరికొండయ్య తెలిపారు.

## మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులందరూ నిరవధిక సమ్మె 3 రోజు కొనసాగుతుందనీ పట్టణంలోని స్థానిక మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ ఈరోజు చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాదయాత్ర లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు అందరూ కూడా ఈ సమ్మె లో పాల్గొన్నారనీ మా మొక్క ప్రధానమైన డిమాండ్లు పరిష్కరించాలన్నిరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్ జిల్లా కమిటీ సభ్యుడు నాగన్న సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ బాధ్యుడు వినయ్ కుమార్ మరియు మున్సిపల్ కార్మికులు ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం




**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పార్నపల్లి రోడ్డు రిషి స్కూల్ ఎదురుగా కొలువై ఉన్నటువంటి శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి మరియు ప్రత్యేక అలంకారంలో స్వామివారు కనువిందుగా దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భక్తులు ఎంతో నమ్మకంతో ఈ ఆలయానికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని వాటిలో భాగంగానే ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు భక్తుల సహాయ సహకారాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు, అన్నదాన ఉదయ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత శక్తివంతంగా ఎదగాలి : జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** యువత క్రీడారంగం, రాజకీయ రంగమే కాక అన్ని రంగాలలోనూ రాణించి శక్తివంతంగా ఎదిగి దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకట రమణ అన్నారు. గురువారం వీరబల్లి మండ లానికి చెందిన ఈడిగ పల్లె, వడ్డి పల్లె గ్రామాల యువకుల కోరిక మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారి గ్రామాలలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ కు సాధన కోసం మలిశెట్టి వెంకటరమణ ఇరుజట్ల కెప్టెన్లకు ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున రూ 20 వేలు క్రికెట్ కిట్టు కొనుగోలు కోసం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఇండేన్ గ్యాస్ వద్ద గల తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలు, చదువు పట్ల మక్కువ పెంచుకొని, ప్రతి దినము వ్యాయామం చేస్తూ శరీరాన్ని ఆరోగ్యంగా, సౌష్టవంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికలవేళ నేతలు వెదజల్లే డబ్బులు కోసం ఆశ పడకుండా రోడ్లు, పారిశుద్ధ్యం, మంచినీటి వసతి వంటి అభివృద్ధి పనుల కోసం అధికారులను, నేతలను నిలదీయాలని అన్నారు. గ్రామ గ్రామాన ఇందుకోసం యువత నడుం బిగించాలని, అప్పుడే దేశం సమగ్రాభివృద్ధి చెందుతుందని తెలిపారు. రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య, శ్రీనివాసులు, చౌడయ్య, కొత్తూరు వీరయ్య ఆచారి,కత్తి సుబ్బరాయుడు, పోలిశెట్టి రజిత, శిరీష, వీరబల్లి మండలం వడ్డీ పల్లె క్రికెట్ జట్టు కెప్టెన్ బాలచంద్ర, ఈడిగపల్లె జట్టు కెప్టెన్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు చేసిన అంగన్వాడీలను వెంటనే విడుదల చేయాలి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో యధావిధిగా 17వ రోజు అంగన్వాడీలను పోలీసులతో బేడీలు వేసి అరెస్టు చేశారనే విధంగా నిరసన సమ్మె కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్. భైరవప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు అంగన్వాడి పట్ల నిరంకుశ వైఖరి వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యేలకు అంగన్వాడీ టీచర్లు ఓట్లు వేయలేదా? ఎందుకు అంగన్వాడీలకు భయపడి పరిగెత్తుతున్నారు? అని ఆయన అన్నారు . త్వరలో ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు జరగబోతున్నాయి కావున అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడి టీచర్ల ఓట్లు అవసరమా లేదా? అని ఆయన అన్నారు. ఎమ్మెల్యేకి ఓట్లు వేసిన తర్వాత మా సమస్యలు ఎమ్మెల్యే పరిష్కరించాలని లేదా? మా సమస్యలు అసెంబ్లీలో తీసుకోని పోయి వాదించాలని లేదా? మా సమస్యలను ముఖ్యమంత్రికి వివరించాలని లేదా? ఇవన్నీ గుర్తుంచుకోవాలని వారు ఎమ్మెల్యేకు డిమాండ్చేసారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్లోని ఎమ్మెల్యేలు175 నియోజకవర్గాలలో ప్రతి అంగన్వాడీ సెంటర్ కు వచ్చి మీ సమస్యలు మేము పరిష్కరిస్తాం, మీ సమస్యలను ముఖ్యమంత్రికి వివరించి మీకు తగు న్యాయం చేస్తాం అని స్థానిక ఎమ్మెల్యేలు చెప్పేంతవరకు ఈ పోరాటం ఆగదు ఆగదు అని వారి డిమాండ్ చేశారు. విజయవాడ నడిబొడ్డులో అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే వారిపై దుర్మార్గంగా లాఠీచార్జి చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసి పోలీస్ స్టేషన్ కు తీసుకొనిపోయి కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. అలాంటి దుర్మార్గమైన చర్యను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు కల్పించాలని, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు కనిపించాలని, పెన్షన్ సౌకర్యం జీతంలో సగభావం కల్పిచాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, అంగన్వాడి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పాతలను వెంటనే ఇవ్వాలని వారు ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ ప్రాజెక్టు కార్యదర్శి మేరీ పోరుమామిళ్ల అంగన్వాడి అధ్యక్షులు దస్తగిరిమ్మ ,సెక్టార్ లీడర్లు రేణుక, జ్యోతి ,రమాదేవి , అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాజంలో కురుబలు అన్నిరంగాల్లో ముందంజ వేయాలి

### - ఏపీ కురుబ సంఘం టి.సుండుపల్లి ఉపాధ్యక్షులు బెల్లాల ఆంజనేయులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కురుబలు అన్ని రంగాల్లో అద్భుత ప్రగతి సాధించాలని ఏపీ కురుబ సంఘం టి.సుండుపల్లి ఉపాధ్యక్షులు బెల్లాల ఆంజనేయులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన మదనపల్లి పట్టణంలో రామతులసమ్మ కన్వెన్షన్ సెంటర్ నందు ఏపీ కురువ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన భక్త కనకదాస జయంతి వేడుకలు మరియు ఏపీ కురుబ సంఘం 8వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసిన కురువ కుల బాంధవులకు ముందుగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. అదేవిధంగా కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు సహకారంతో కురుబల సంక్షేమం,అభ్యున్నతికి అలుపెరగని కృషి చేస్తామన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం కొంతమేరకు కురుబలకు రాజకీయంగా పదవులు లభించాయన్నారు. ఎమ్మెల్యే,ఎంపీ, మంత్రులుగాకొనసాగుతుండడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో జనాభా దామాషా ప్రకారం కురబలకు ఎంపీ,ఎమ్మెల్యే తగినన్ని టికెట్లు కేటాయించాలని,స్థానిక సంస్థల్లో ఎంపీపీ,జడ్పిటిసి,ఎంపీటీసీ,సర్పంచులుగా మరింత మందికి అవకాశాలు కల్పించాలన్నారు. విద్యా,ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కురబలు మరింత బలపడాలంటే ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.




## సినీ క్రాఫ్ట్ పై మిట్స్ కళాశాల విద్యార్థులకు పోటీలు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఫిలిం మేకర్స్ క్లబ్ వారు విద్యార్థులకు సినీ క్రాఫ్ట్ పై పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫోటోగ్రఫీ,రీల్స్, స్క్రిప్ట్ రైటింగ్ మరియు యాక్టింగ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. విద్యార్థులు తీసిన ఫోటోలను,రీల్స్,షార్ట్ ఫిలిమ్స్ ను ఇందులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ కళాశాలలోని ఫిలిం మేకర్స్ క్లబ్ వారు విద్యార్థులలో ఫోటోగ్రఫీ, వీడియోలపై గల నైపుణ్యాలను వెలికితీయడానికి ఇది ఒక మంచి అవకాశమని,ఇది కల్పించిన క్లబ్ వారిని అభినందనలు తెలియజేశారు. ఎన్నో అందమైన అంశాలను మనం కెమెరాలో బంధించడానికి ఒక మంచి అవకాశమే ఫోటోగ్రఫీ అని అన్నారు. వీడియో ద్వారా ఫోటో కెమెరా ద్వారా మనకు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విషయా లను మన ముందుకు తీసుకురాగలుగు తున్నామంటే టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందో చెప్పగలమన్నారు. సోషల్ మీడియా లైన ఫేస్ బుక్,ఇన్స్టాగ్రామ్,ట్విట్టర్ యూట్యూబ్ ల ద్వారా ఎంతో మంది ప్రపంచాన్ని మన ముందుకు తీసుకురాగలు గుతున్నారన్నారు. ప్రతిభ కనపరిచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను ప్రిన్సిపాల్ అందజేశారు.

## పులివెందులలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ. 139 వ జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం భారత దేశ బానిస సంకెళ్లను తెంచేందుకు ఆవిర్భవించింది అన్నారు.పరాయి పాలన బానిస సంకెళ్లు నుంచి దేశాన్ని విముక్తి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు .దేశ స్వతంత్రం రాక ముందు నుంచి ఉన్న కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం తేవడంలో కీలక భూమిక పోషించిందని ఎంతోమంది కాంగ్రెస్ వారు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు.అటువంటి పార్టీ లో ఉన్నందుకు గర్వించాలని , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఈ దేశాన్ని కాపాడే కాంగ్రెస్ పార్టీని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు గెలిపించుకొని మళ్లీ అధికారాన్ని ఇవ్వాలని అప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులివెందుల పట్టణ అధ్యక్షులు అంబకపల్లి శ్రీకాంత్ , తొండూరు మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పీలేరులో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం



**పీలేరు మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ స్థాపించి 139 సంవత్సరాలు అయిన సందర్భంగా పీలేరు కాంగ్రెస్ పార్టీ ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం కూడా భారతదేశ నిర్మాణంలో అనేక విప్లమాత్మక మార్పులు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ భారతదేశాన్ని అభివృద్ధి చేసింది అని తెలిపారు. భారతదేశంలోని ప్రతి గ్రామానికి కరెంటు ఇచ్చిన ఘనత అదేవిధంగా ఐఐటీలు ఎన్ఐటీలు ఎయిమ్స్ ఎల్ఐసి బ్యాంకుల జాతీయకరణ దేశవ్యాప్తంగా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని కొని ఆడారు. ఉపాధి హామీ ఉపాధి హామీ పథకం ఆర్టిఐ చట్టాలు, ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ నిధులు ఆంధ్రప్రదేశ్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, ఫీజు రీయింబర్స్మెంట్, రాజీవ్ యువకిరణాలు, ఒక్క రూపాయికే కిలో బియ్యం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పార్టీ దేశ నాయకత్వం ఇప్పటికే పలుమార్లు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా ప్రకటిస్తామని తెలిపారని తెలియజేశారు. దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ధైర్యంగా బతకాలి అంటే అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి రామచంద్ర,ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యూసుఫ్, కలికిరి మండల అధ్యక్షులు రహంతుల్లా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాయర్ చాంద్ బాషా,రిటైర్ ఎమ్ ఆర్ ఓ బసవయ్య, జనార్ధన్,ఎర్రయ్య,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ అని జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి మర్రి ప్రకాశం వెంకట స్వామి తెలిపారు గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పాముల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి కాంగ్రెస్ పార్టీ భారతదేశం యొక్క చరిత్ర ను తిరగరాసిందని ప్రజాస్వామ్యానికి మూల స్తంభంగా నిలిచిన ఏకైక పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని విభిన్న ప్రయోజనాల కొరకు పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు సామాజిక ఆర్థిక న్యాయం కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు అనంతరం మరి ప్రకాశం మాట్లాడుతూ దేశంలోని పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా ఎస్సీ ఎస్టీల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి వారి లబ్ధి కోసం పాటుపడిన పార్టీ అని అన్నారు అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సమాచార హక్కు చట్టం మొదలైన కార్యక్రమాలు విప్లమాత్మక చట్టాలను తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం సునీల్ కుమార్ శ్రీనివాసులు బిరు చంద్రకుమార్ గండికోట భాష తదితరులు పాల్గొన్నారు.



## అరుణ్ జెట్లీ జయంతి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు వంకధార నరేంద్ర రావు కార్యాలయంలో గురువారం స్వర్గీయ అరుణ్ జెట్లీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు వంకధారా నరేంద్ర రావు మాట్లాడుతూ అరుణ్ జైట్లీ చిన్నతనం నుండి సిద్ధాంత భావాలు కలిగిన అఖిలభారతి విద్యార్థి పరిషత్ లోనూ అలాగే ఆర్ఎస్ఎస్ సంఘంలోనూ సంఘంలోనూ ఉంటూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అలాగే ఒక న్యాయవాదిగా కేంద్ర మంత్రిగా జీఎస్టి రూపకర్తగ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అసెంబ్లీ కో కన్వీనర్ గౌరీ శంకర్, పట్టణ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు శివ కళ్యాణి, జిల్లా బీజేవైఎం సెక్రటరీ విక్రాంత్, ప్రధాన కార్యదర్శి చలపతిరావు, కార్యదర్శి వంశీకృష్ణ, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ వరప్రసాద్ రెడ్డి, బిజెపి ఎస్టి మోర్చా టౌన్ ప్రెసిడెంట్ రాగాల రమణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ నరసింహ ప్రకాష్, మీడియా ఇంచార్జ్ నరేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు చిన్న, మాజీ పట్టణ అధ్యక్షులు కే గురుప్రసాద్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ జెండా ఎగురవేసి డీసీసీ అధ్యక్షుడు



**రాయచోటి, మేజర్ న్యూస్:** భారతజాతి దాస్య శృంగాలాలను దించి స్వతంత్ర భారత వానికి దిశా దశలను విదేశించిన కాంగ్రెస్ పార్టీ అని అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు.డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన నిరుద్యోగ సమస్య, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ధరల పెరుగుదల,దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు పతనం కారణంగా దేశం మొత్తం బాధలో వుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు బలహీన వర్గాల పైన దాడులు పెరిగిపోయాయని, సామాన్య వ్యక్తి బ్రతకాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఇండియా ఆర్థిక వ్యవస్థ ప్రమాదం అంచుల్లో ఉందని. దేశం హిందూ మహాసముద్రంలో మునిగిపోక ముందే ప్రజలు దేశాన్ని రక్షించుకొని దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించిచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు రఫీ, డిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ అమీర్ బాషా, జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు దర్బార్ భాష, ఆఫ్రిన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నక్రిష్ణ, జిల్లా సెక్రెటరీ బషీర్ అహ్మద్, జనరల్ సెక్రెటరీ చాన్ భాషా, మండల అధ్యక్షులు రమణ, కాంగ్రెస్ మహిళా విభాగం రమణమ్మ,నాగలత,విజయ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### - మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.రెడ్డి సాహెబ్ కితాబునిచ్చారు.గురువారం పట్టణంలోని స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఇంద్ర గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించి కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశ ప్రజలకు సుభిక్షమైన పాలన అందించిన ఖ్యాతి కాంగ్రెస్ పార్టీ ప్రధానలకే దక్కుతుందన్నారు. వ్యవసాయ,పారిశ్రామిక,సేవా రంగాలను ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. భారతదేశ అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్.కె.బాషా,జిల్లా జనరల్ సెక్రెటరీ పి.వెంకటరమణ,సెక్రటరీ ఎల్.చలపతి, మండల రూరల్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి,పట్టణ మైనార్టీ నాయకులు మహబూబ్ పీర్,మదనపల్లి మీడియా కో-ఆర్డినేటర్ మహమ్మద్ రఫి,పాలేటి,యస్.టి.సెల్ పి.సోమశేఖర్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర,మొహమ్మద్ అలీ,యూత్ కాంగ్రెస్ నాయకులు కాశీం మరియు బి.శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లి మైనారిటీ నాయకులు ఎస్.సమీర్,నిమ్మనపల్లి బి.సి నాయకులు అర్.నాగరాజ,మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగనన్న ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

### -ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీలో ఎంపీపీ



**చెన్నూరు మేజర్ న్యూస్:**జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేదలకు ఏదైనా జబ్బు చేస్తే పేదవాడు అప్పుల పాలు కాకూడదనే ధ్యేయంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు.గురువారం వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అనే భావనతో ఎవరు కూడా సరైన వైద్యం అందక మరణించకూడదని భావించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.దీని ద్వారా ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా చంద్ర బాబు నాయుడు ప్రయత్నం చేయగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా ఎన్నో వేల వ్యాదులను అందులో చేర్చి తండ్రికి తగ్గ తనయునిగా చరిత్రకెక్కాడని వారు తెలియజేశారు.ప్రతి పేదవాడు తనకు ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఉండేందుకు 5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ఇప్పుడు 25 లక్షలకు చేసినటువంటి గొప్ప మహోన్నతమైన మనసున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వారు కొనియాడారు.అలాగే ఆరోగ్యశ్రీ పథకం యొక్క విశిష్టతను కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు వివరించడం జరిగింది.అలాగే అధికారులు ప్రజాప్రతినిధులు ఆరోగ్య శ్రీ పథకం యొక్క విధివిధానాలను వాటి ఉపయోగాలను ప్రజలకు వివరించాలని ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లకు వాలంటరీలకు సూచించడం జరిగింది.అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డులను త్వరగా ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట సుబ్బయ్య,ఎంపీడీవో సుబ్రమణ్యం శర్మ,పంచాయతీ సెక్రెటరీ రామసుబ్బారెడ్డి,డాక్టర్ సిహెచ్ వంశీకృష్ణ, సొసైటీప్రెసిడెంట్ అల్లిశ్రీరామ్మూర్తి, వాలంటీర్లు,ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు నిరసన

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్**:రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె ఉధృతంగా మారింది. గురువారం గాంధీ రోడ్డు మీద వెళ్తున్న మునిసిపల్ చెత్త సేకరణ వాహనాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు అడ్డుకుని రోడ్డుపై



బైఠాయించి తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి బయలుదేరారు. తక్షణమే మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలంటూ వారికి రావలసిన అలవెన్సు త్వరితగతిన ప్రభుత్వం చెల్లించాలంటూ వైసీపీ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు పెద్ద ఎత్తున గాంధీ రోడ్డు మీద ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది.

## అయోధ్య అక్షింతలు గ్రామాలకు పంపిణీ

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోనీ పెద్దపాలెం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్దకు ప్రతి గ్రామం నుండి ఒక్కొక్క పంచాయితీకి 2కలశాలను,అయోధ్య నుండి విచ్చేసిన అక్షింతలును గురువారం గ్రామాలకు పంపిణీ చేశారు. అనంతరం ప్రతి



గ్రామం నుండి ఇద్దరు చొప్పున విచ్చేసి సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీల నుండి పల్లెలకు, ప్రతి ఇంటికి అక్షింతలు పంపిణీ విధానాన్ని సమావేశంలో తెలియపరిచారు. అక్షింతలు శక్తి వంతమైనవి, ప్రతి శుభకార్యాలకు ఉపయోగించు కోవచ్చు అని, జనవరి 22 వ తేదీన మధ్యాహ్నం 12.00 లకు అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట జరిగే సమయానికి, ప్రతి దేవాలయంలో కూడ పూజలు చేయాలనీ, సాయంత్రం ప్రతి ఇంటి ముందు 5దీపాలు వెలిగించాలని, దక్షిణభారత్ విశ్వాహిందు పరిషత్ సత్యం సమావేశంలో విచ్చేసిన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, మెడికల్ స్టోర్ రమణ, రెడ్డప్ప, నాగేష్,వెంకట శివ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి

**రామాపురం, మేజర్న్యూస్:** ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడిపి తమవిలువైన ప్రాణాలను నిలుపుకోవాలని లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగనాద బాబు అన్నారు. గురువారం మండలంలోని చిత్తూరు కర్నూల్ జాతీయ రహదారి టోల్గేట్ సమీపంలో బండపల్లి వద్ద ద్విచక్ర వాహనదారులకు



కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వాహనాల రద్దీ ఎక్కువ కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిలో ఎక్కువగా ద్విచక్ర వాహనాల ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలుపోగొట్టుకుంటున్నారని వారిలో ఎక్కువ హెల్మెట్ ధరించకుండ వాహనాలు నడిపిన వారే ఉన్నారన్నారు. ఇంటి నుండి ద్విచక్ర వాహనంలో బయలుదేరేటప్పుడు తమ కుటుంబ సభ్యులను ఒకసారి గుర్తు చేసుకుని హెల్మెట్ తప్పక ధరించి తమ విలువైన ప్రాణాలను నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం ఎస్సై కొండారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మండలంలో వికసిత సంకల్పయాత్ర

**లింగాల మేజర్ న్యూస్:**లింగాల మండలంలోని లింగాల మండల కేంద్రము మండల పరిషత్ కార్యాలయంలో వికసిత సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఉజ్వల దీపం పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీ ఆయుస్మాక్ భారత ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి అయిదు లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ముఖ్యంగా ఈ సంకల్ప యాత్ర ఉద్దేశం కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులు అందరికీ అందాలని దీని ఉద్దేశం. ఈ కార్యక్రమంలో ఎంపీడీ సురేంద్రనాథ్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సుభాషిని,కేంద్రం అధికారులు, వెలుగు,ఉపాధి హామీ అధికారులు, పథకాల గురించి వివరించారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి,అధ్యక్షుడు శ్రీరాములు,ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాముని ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళం

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలం బూర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముని ఆలయ నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పారిశ్రామికవేత్త దాసరిపల్లి జయచంద్ర రెడ్డి గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీరాముని ఆలయం నిర్మాణం పనులకు పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ రాముని ఆలయ నిర్మాణానికి తన వంతు బాధ్యతగా 5 లక్షల విరాళాన్ని ప్రకటిస్తున్నానని ఎటువంటి రాజకీయాలకు సంబంధించినది కాదని మీ ఇంటి కుటుంబ సభ్యునిగా ఆలయ నిర్మాణం కొరకు విరాళంగా ఇస్తున్నానని దీంట్లో ఎటువంటి స్వలాపేక్ష లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బూర్లపల్లె గ్రామస్తుడు ఎం.ఎన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో గ్రామంలో నిర్మిస్తున్న రాముల దేవాలయం విరాళం ప్రకటించటడం హర్షించదగ్గ విషయమని ఇదే గ్రామంలో జయచంద్రారెడ్డికి బంధువులు ఉన్నారని ఆ కృతజ్ఞతతో విరాళం ఇవ్వడం చాలా ఆనందించదగ్గ విషయం అని అన్నారు. ఈ సహాయమే కాకుండా గ్రామంలో ఎవరికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా రాజకీయాలకు అతీతంగా తనవంతు కృషి చేస్తాననడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రాజకీయాలనేటివి ఓటు వేసేంతవరకు



మాత్రమేనని తరువాత ఎటువంటి రాజకీయాలను అభివృద్ధి పనులకు పూలమకూడదని నా ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకట్రమణారెడ్డి,ఎం.ఎన్ వెంకట్రమణారెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కేరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, కోటలోని చంద్రారెడ్డి, ఎస్. బయ్యారెడ్డి, ఎ. మాధవరెడ్డి, నక్క కిట్టన్న, మారుపల్లి నాగరాజు రెడ్డి, ఎం శోమశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం బుర్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి లను పలకరించారు.

## ఆలయ నిర్మాణానికి రూ 5 లక్షలు అందజేసిన రాచమల్లు రమాదేవి

**రాజుపాళెంమేజర్ న్యూస్:** ఎప్పుడైనా ఎమ్మెల్యే మాట ఇచ్చాడంటే మర్చిపోవడం ఉండదని ఇచ్చిన మాట మేరకు ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సతీమణి రమాదేవి అన్నారు గురువారం సాయంత్రం రాజుపాళెంమండలం కొట్టాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న శివాలయం, రామాలయం నిర్మాణాలకు సొంత నిధులు రూ 5 లక్షలు ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా రాచమల్లు రమాదేవికి ఆ గ్రామ మహిళలు పూలమాలలతో ముంచెత్తారు. ఎమ్మెల్యే సతీమణి చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పెద్ద మొత్తంలో ఆలయ నిర్మాణానికి సహాయం చేయడంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ముందుగా వైసిపి నాయకుడు రంగారెడ్డి ఇంటి వద్దకు వెళ్లారు అనంతరం ప్రాథమిక పాఠశాల వెనక వైపునూతనంగా వేసిన సిమెంట్ రోడ్డును అక్కడే ఏర్పాటు చేయబోయే మినరల్ వాటర్ ప్లాంట్ షెడ్డును పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి



,సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, కొండారెడ్డి మండల వైసీపీ నాయకులు గౌతమ్ రెడ్డి, బలరామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి జ్ఞానానందం జయరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోదాము ఆకస్మిక తనిఖీ

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి పౌరసరఫరాల గోదాము ను ఆర్డిఓ రంగస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండగ ముందే నిత్యవసర సరుకులు చౌక దుకాణాలకు పంపిణీ



చేయాలని అని అన్నారు. గోదామును పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. ఏ ఏ వస్తువులు ఏ ఏ సమయంలో పంపిణీ చేశారని పూర్తిస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్కిరెడ్డిపల్లి రామాపురం గాలివీడు మండలాల నిత్యావసర సరుకులు బియ్యము పంచదార కందిబేడలు అంగన్వాడి సెంటర్లకు చెందిన పామాయిల్ పౌష్టికాహార కిట్లు అందుబాటులో ఉన్నాయని డీటీ తెలిపారు. మూడు మండలాల దుకాణాలకు సకాలంలో సరుకులను పంపిణీ చేసి సంక్రాంతి పండగకు ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని ఈ నెల 31 లోగా రేషన్ షాపు సరుకులు అందించాలని తాసిల్దార్ ఉదయ్ శంకర్రాజు , డిటి మల్లికార్జున కు సూచించారు. అనంతరం గోదాము దస్త్రాల అనుక్షణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సమ్మత్ ఖాన్, గోదాము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీకేటి పట్టాలు పంపిణీ చేసిన మండల నాయకులు

**వేముల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతష్టాత్మకంగా తీసుకొని భూమి లేని నిరుపేదలకు అసైన్ మెంట్ కమిటీ ద్వారా డిపట్టలను పంపిణీ కార్యక్రమం కి శ్రీ కారం చుట్టింది అందులో భాగంగా వేముల మండలం నల్లచెరువు పల్లి గ్రామం కి చెందిన 30 మంది భూమి లేని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం డిపట్టలను గురువారం మధ్యాహ్నం వేముల తహశీల్దార్ కార్యాలయంలో వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివరెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,తహశీల్దార్ వెంకట సుబ్బయ్య పంపిణీ చేశారు వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,నాయకులు కృష్ణ రెడ్డీ,చంద్ర రెడ్డి, విఆర్ఓ రమాదేవి ఉన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**రామపురం, మేజర్న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రొట క్షన్ వాచర్ గోపాల్ మృతదేహానికి గురువారం ఫారెస్ట్ అధికారులు కడప డిఎఫ్ఓ వివేక్, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి డిఎఫ్ఓ నాగమనేశ్వరి, రాయచోటి రేంజ్ అధికారి స్ఫూర్తి నివాళులు అర్పించారు. గోపాల్ బుధవారం రాత్రి విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు గురువారం గోపాల్ ఇంటికి వెళ్లి గోపాల్ భౌతిక దేహానికి పూలమాలు వేసిన నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు తక్షణ సహాయర్థం 50,000 ఆర్థిక సాయం అందించి ఓదార్చారు వీరి వెంట రాయచోటి సెక్షన్ ఆఫీసర్ రఘు శంకర్ రాయచోటి రేంజ్ ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అండగా జనసేన - జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం రాజంపేట మున్సిపల్ కార్మికుల సమ్మె దీక్షకు రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల న్యాయబద్ధమైన జీతం పెంచడం వారి ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయడం ప్రభుత్వం బాధ్యత అని తెలియజేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పక ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.అదేవిధంగా వారికి అధునాతన పనిముట్లు యంత్రాలు సమకూర్చి వారిని సమాజంలో ఒక గౌరవప్రదమైన జీవితం అందించాలని కోరారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులు ఐదు పది సంవత్సరాలలోనే వందల వేల కోట్లకు అధిపతి అవుతున్నారు. సామాన్యుడు బతకలేని జీవితం వెల్లదీస్తున్నారు. ప్రజలలో చైతన్యం రావాలి రాజకీయ నాయకులు ప్రజా సేవకులుగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, చౌడయ్య, కొత్తూరు వీరయ్య ఆచారి, కత్తి సుబ్బరాయుడు, గోవర్ధన్, జనసేన వీర మహిళలు రజిత, శిరీష, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట బత్యాల భవన్‌కు శ్రీ రామ్మోహన్ స్వామి రాక



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** విష్ణుకంటి క్షేత్రం శ్రీ కంబగిరి లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు శ్రీ రామ్మోహన్ స్వామి వారు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ కు విచ్చేయగా అక్కడ ఆయనకు శాలువ కప్పి పూలమాలవేసి స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు గారు.లిరామ్మోహన్ స్వామి వారు బత్యాల భవన్‌లో పూజచేసి, భవనాన్ని అంతాచూసి వాస్తురీత్యా బాగానిర్మించారని అన్నారు. అనంతరం బత్యాలతో పాటు అక్కడ ఉన్న టిడిపి నేతలను కూడా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో టిడిపి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసి మెలసి పనిచేయాలని, ఈసారి రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని,రాజంపేటకు కాబోయే ఎమ్మెల్యేబత్యాలే అని, ఆయన మంత్రికూడా అవుతారని రాజంపేట అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని హితవు పలికారు.ఆయన గెలుపుకు ప్రతి కార్యకర్త తమ వంతు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్‌కార్డు ద్వారా ముఖ్యమంత్రికి అంగన్వాడిల వినతి



**మైదుకూరు మేజర్ న్యూస్:** అంగన్వాడీల సమ్మెలో భాగంగా మైదుకూరులోఅంగన్వాడ కార్యకర్తలు ముఖ్యమంత్రి గారిఅడ్రస్ కు తమ సమస్యలను పోస్ట్ కార్డుపై రాసి ప్రాజెక్టు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కడప రోడ్డులో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు పోస్ట్ చేశారు.ఈ సందర్భంగా యూనియన్, నాయకురాలు భారతి,గంగావతీ, చెన్నమ్మ మాట్లాడుతూ 17 రోజులైనా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించడం లేదని తమ సమస్యలను మంత్రులు ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకెళ్లడం లేదని అందుకోసమే మేమే నేరుగా ముఖ్యమంత్రి అడ్రస్ కు మా సమస్యలను తీసుకెళ్తున్నామని వారు పేర్కొన్నారు, మేము రాసిన ఉత్తరాలు ముఖ్యమంత్రి గారికి చేరిన తర్వాత నైన తమ డిమాండ్లను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలోజి,లక్ష్మీదేవి,రామతులసి రిజ్వన,శోభ,శ్యామల, సిఐటియు నాయకులు జహంగీర్ బాషాతదితరులు పాల్గొన్నారు.

## వికలాంగునికి ఆ నలుగురైన మేఐ హెల్ప్‌యు ఫౌండేషన్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందినవెంకట సుబ్బయ్య (35) అనే వికలాంగుడు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించగా అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, సుబహాన్, కృప అగ్ని షరూన్ ట్రస్ట్ సభ్యులు కే.సుమన్ బాబు, సురేష్, శ్రీరామ్, మరియు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది రవి తేజ,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## మూఢనమ్మకాల నిర్మూలన శాస్త్రీయ విజ్ఞానంతోనే సాధ్యం




**సిద్ధవటం మేజర్ న్యూస్:**పర్యావరణ పరిరక్షణ, దేశ ప్రగతి, మూఢనమ్మకాల నిర్మూలన శాస్త్రీయ అవగాహనతోనే సాధ్యమవుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి సమీర్ భాష అన్నారు. మండలంలోని భాకరాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11వ బెటాలియన్ లో గురువారం జాతీయ శాస్త్రీయ దృక్పథం మరియు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న మాట్లాడుతూ విద్యార్థులు తప్పక సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మూఢవిశ్వాసాలను విడనాడి, శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని, శాస్త్రీయత మరియు అశాస్త్రీయత మధ్య ఉన్న వ్యత్యాసాలను గమనించాలన్నారు. తరువాత ఆయన పలు రకాల మ్యాజిక్కులు చేసి దొంగ బాబాలు, స్వాములు ప్రజలను ఎలా మోసం చేస్తారో ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. మ్యాజిక్ వెనకాల ఉండే లాజిక్ ను కూడా ఆయన వివరించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి సమీర్ బాష మాట్లాడుతూ అశాస్త్రీయమైన భావజాలం వలన భవిష్యత్తులో పొంచి ఉన్న ప్రమాదాలను గురించి తెలిపారు. ఇంట్లో నుంచి బయటికి వచ్చేటప్పుడు తుమ్మిన, పిల్లి ఎదురొచ్చినా విధవరాలు కట్టెలమోపు ఎదురు వచ్చినా అశుభంగా భావించడం, రాహుకాలం, వాస్తు, జ్యోతిష్యం ఇవన్నీ అశాస్త్రీయ మైనవని వీటినే మూఢనమ్మకాలన్నారు. అలాగే నోటిలో నుండి శివలింగాన్ని తీయడం, చేతిలో నుండి విభూదిని తీయడం, గాలిలో మంటలు సృష్టించడం లాంటి మ్యాజిక్కులు చేసి విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి, సుదర్శన్ రావు, రమణయ్య, పోతులూరయ్య నరసింహులు, చంద్రశేఖర్, సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.

## సంకల్ప్ వికషిత్ భారత్ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**దువ్వూరు మండలం చింతకుంట, భీమునిపాడు గ్రామాలలో హమారా సంకల్ప్ వికసిత్ భారత్ (మన సంకల్పం అభివృద్ధి చేందిన భారతదేశం) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు కర్నాటి ఎల్లారెడ్డి, బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు లు ప్రధానమంత్రి నరేంద్ర మోది రైతులకు సంబంధించిన ఇన్సూరెన్స్, నానో ఎరువులు,డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారి వంటి అత్యాధునిక వ్యవసాయ అభివృద్ధికి చెస్తున్న కృషి ని గురించి వారు వివరించారు .అనంతరం డ్రోన్ ద్వారా ఎలా పురుగుమందులను పోలంలో పిచికారి చేయాలో ఆపరేటర్ ద్వారా రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను కూడా ప్రజలకు వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టే పలు పథకాల గురించి స్క్రీన్ ద్వారా ప్రజలకు చూపించారు. చింతకుంట ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి, బిపి, షుగర్ వంటి జబ్బులున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. అలాగే అందరూ కేంద్ర ప్రభుత్వం చేపట్టే పథకాల గురించి ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణాటి ఎల్లారెడ్డి ,మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహాలు మండలి చైర్మన్ కానాల ఓబుల కొండారెడ్డి, ఉపాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత కుమార్ , చింతకుంట వైయస్సార్ క్లినిక్ హెల్త్ సెంటర్ సిహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి ,మైదుకూరు మండల బిజెపి అధ్యక్షుడు రామకృష్ణ , కాజీపేట మండల అధ్యక్షుడు అజయ్, బిజెపి కార్యకర్తలు, 104 సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కోటి రూపాయల వ్యయం ఫలితం శూన్యం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇస్తూ ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను అన్ని పంచాయతీలలో ఏర్పాటు చేయడం జరిగింది పంచాయతీలలో దాదాపు భవనాల కోసం ఒక్కో పంచాయితీకి ఐదు నుండి ఎనిమిది లక్షలు ఖర్చు చేయడం మొత్తం మీద కోటి రూపాయల పైన మండలం లో ఖర్చు పెట్టడం జరిగింది అలాగే ప్రతి పంచాయతీలో ప్రతి ఇంటికి తడి చెత్తను పొడి చెత్తను సేకరించడానికి సంబంధిత పరికరాలను కూడా సప్లై చేయడం జరిగింది తరువాత గ్రీన్ అంబాసిడర్స్ ని గౌరవ వేతనం కింద కొంతమందిని నియమించడం కూడా జరిగిన మాట వాస్తవము చెత్తను సేకరించడానికి వాహనాలను కూడా ప్రభుత్వం సమకూర్చింది ఇంతవరకు బాగానే ఉన్నా పరిశుభ్రత పైన మండల అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడ కూడా చెత్త సేకరణ కేంద్రాలు (ఎస్డబ్ల్యూపీసీ)లు పనిచేయడం లేదు ప్రభుత్వము నుండి నిధులు రాకపోవడమా! అధికారులు పంచాయతీలు లో సరైన ఆదాయాలను సమకూర్చుకోలేక పోవడమా! అధికారుల లోపమా! అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు కోట్లు ఖర్చుపెట్టిన ఫలితం రాకపోవడంపై ప్రభుత్వాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు సంబంధిత అధికారిని వివరణ అడగగా ఎస్ డబ్ల్యు పి సి కేంద్రాలు పని చేయన మాట వాస్తవమేనని కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఇబ్బంది కలిగిందని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేయడం జరిగింది.



## బిజెపి రాష్ట్ర నాయకుడి పై దాడి...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని బురకాయల కొటకు చెందిన బిజెపి రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ జాయింట్ కన్వీనర్ బి గోపాల్ రెడ్డి తంబళ్లపల్లి మండలంలోని గంగిరెడ్డిపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కార్యక్రమం ముగించుకొని ములకల చెరువుకు వస్తుండగా చౌడసముద్రం సమీపంలోకి రాగానే చవటకుంటపల్లికీ చెందిన జిల్లా ఎస్టీ సెల్ మాజీ బిజెపి అధ్యక్షుడు కేటి శేఖర్, సుంచువారిపల్లికి చెందిన రెడ్డెం మహేష్ రెడ్డి లు బిజెపి నాయకుడైన నాకు నువ్వు మా గ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తూ నాకెందుకు సమాచారం అందజేయలేదని ఆగ్రహించిన కేటి శేఖర్, అతని స్నేహితుడు రెడ్డెం మహేష్ రెడ్డి ఇద్దరూ కలిసి విచక్షణారహితంగా గోపాల్ రెడ్డి పైదాడికి పాల్పడ్డాడు. దీంతో గోపాల్ రెడ్డి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గోపాల్ రెడ్డి ని మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన అయనను మదనపల్లి భాజపా నాయకులు పరామర్శించారు. ఈ సంఘటనపై ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థునులకు స్టడీ మెటీరియల్స్ వితరణ

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట ఎస్టీ మినీ గురుకులం బాలికలు10వ తరగతి పిల్లలకు స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ చేసిన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు బాగా చదివుకొని ఫోస్ట్ క్లాస్ మార్కులు తెచ్చుకొని స్కూల్ యాజమాన్యానికి, మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. స్టడీ మెటీరియల్స్ తెచ్చి ఇచ్చినందుకు పంజం సుకుమార్ రెడ్డికి విద్యార్థులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాబు షూర్యుటీ-భవిష్యత్ గ్యారెంటీ బీటెక్ రవితో అడుగేద్దాం



**తొండూరు మేజర్ న్యూస్:** బాబు షూర్యుటీ–భవిష్యత్ గ్యారెంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందుల నియోజకవర్గం: తొండూరు మండలంలోని క్రిష్ణంగారిపల్లె, గుండ్లమాడుగు గ్రామాలలో లిటీడీపీ– జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలనులి ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని లిక్రిష్ణంగారి పల్లె,గుండ్లమాడుగు గ్రామ ప్రజలను అభ్యర్థించినలి లిపులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ సోదరుడు పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి జయభరత్ రెడ్డిలి ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి,క్రిష్ణంగారిపల్లె, గుండ్లమాడుగు టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, వెంకట్రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రవిశేఖర్ రెడ్డి, మాధవ రెడ్డి, తొండూరు మండల నాయకులు కంచిరెడ్డి, మల్లెల నాగిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, ఇనగలూరు బాబు రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమౌళీశ్వర రెడ్డి, పులివెందుల పట్టణ టీడీపీ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధానకార్యదర్శి అక్కులు విజయ్ కుమార్ రెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాశాఖ అధికారి ఎన్ వెంకటరమణ ఎస్టియు 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఎంఈఓ వెంకటరమణ, హెచ్ ఎం కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో వచ్చే సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచాలని తెలిపారు. మండలంలో ని ఉపాధ్యాయులు మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అమరనాథరెడ్డి, రాజారెడ్డి, కే.శ్రీరాములు, వెంకటరమణ, నౌసాద్, రహంతుల్లా, ఉమాశెంకర్ రెడ్డి,రెడ్డిబాషా, సోముశేఖర్, శంకరప్ప, రమన్న, కట్ట రమనప్ప, శ్రీధర్, హరినాథ్, మల్లేశ్వరి, సుమతి, తేజస్వని, అనిత, నసీబ్జాన్, భారతి, ప్రమీల, దివ్య, పాల్గొన్నారు.

## అవసరమైన పనులు చేపట్టాలి-సామాజిక తనిఖీ బహిరంగ సభ

### -డ్వామా ఏపీ డి నాగరత్నమ్మ..



**రాజుపాళెంమేజర్ న్యూస్:** గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలు రైతులకు అవసరమైన పనులను చేపట్టాలని డ్వామా అదనపు పథక సంచాలకులు నాగరత్నమ్మ సిబ్బందికి సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో 2022-23 ఏడాదిగాను ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నాగరత్నమ్మ మాట్లాడుతూ పనుల నిర్వహణ రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనుల్లో ఏవైనా అవకతవకలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. ఈ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించడం, సచివాలయాలు, పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణం తదితర పనులకు రాజుపాళెం మండలంలో 5.23 కోట్ల పనులను చేపట్టడం జరిగింది ఈ సామాజిక తనిఖీలు రూ3.271 వేలు మొత్తాన్ని రికవరీ చేసినట్లు ఉపాధి హామీ పథకం అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి యోగాంజనేయరెడ్డి, ఎంపీడీవో వెంకటరెడ్డి, ఏపీడి ఆనందం, పంచాయతీరాజ్ ఏఈ శివరామయ్య ,మండల ఏపీవోలు గంగయ్య, లక్ష్మీనారాయణ సామాజిక తనిఖీ సిబ్బంది ఉపాధి హామీ పథకం అధికారులు సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన దొమ్మలపాటి రమేష్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మూడు రోజుల కుప్పం పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి బెంగళూరులోని హెచ్.ఏ.ఎల్ విమానాశ్రయం నందు గురువారం మదనపల్లి మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఘనస్వాగతం పలికారు. అనంతరం బెంగళూరు టీడీపీ ఫోరం ఏర్పాటు చేసిన సమావేశానికి చంద్రబాబు నాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా



దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబును కలవడం ఆనందంగా ఉందన్నారు. నియోజక వర్గంలో చేపడుతున్న పార్టీ కార్యకలాపాలపై ఆయన ఆరా తీశారన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయనకు వివరించడం జరిగిందన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమాలను విస్తృతం చేయాలని,తద్వారా తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

## అంగన్వాడి వాళ్ల నిరసనకు మద్దతు తెలిపిన భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు లో అంగన్వాడీ సమస్యలపై చేపట్టిన నిరసన కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి పేర్ల పార్థసారధి రెడ్డి. నిరసనకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారి డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలవాలని పిలవని పక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని రాబోయే 2024 ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ అధికారం వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తారని ప్రజా వేదికను అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం ఈ సైకో ప్రభుత్వానికి చెల్లుతుందని రాబోయే ఎలక్షన్లలో ఓటు అనే ఆయుధంతో ఈ సైకో ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాయల్ కిరణ్, సిపిఐ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .జమ్మలమడుగు లో అంగన్వాడీ సమస్యలపై చేపట్టిన నిరసన కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి గారు, పేర్ల పార్థసారధి రెడ్డి. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారి డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలవాలని పిలవని పక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని రాబోయే 2024 ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ అధికారం వస్తుందని చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తారని ప్రజా వేదికను అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం ఈ సైకో ప్రభుత్వానికి చెల్లుతుందని రాబోయే ఎలక్షన్లలో ఓటు అనే ఆయుధంతో ఈ సైకో ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాయల్ కిరణ్, సిపిఐ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌లని తనిఖీ-చేసిన బిజెపి నాయకులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా శాఖ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట పట్టణంలో ఉన్న బీసీ హాస్టల్ నీ పరిశీలించడం జరిగింది ఇక్కడ ఆశ్చర్యం ఏంటంటే మేము భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గత నాలుగు సంవత్సరాల నుంచి మూడు నెలలకు ఒకసారి నాలుగు నెలలకు ఒకసారి బీసీ హాస్టల్ ని పరిశీలిస్తూనే ఉన్నాం అధికారులకు కానీ అధికారంలో ఉన్న పార్టీ నాయకులు కానీ ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎలక్ట్రానిక్ మీడియా కావచ్చు వివిధ పేపర్స్ లో కావచ్చు సోషల్ మీడియాలో కావచ్చు బీసీ విద్యార్థులు ఎంత ఇబ్బంది పడుతున్నారు అన్నది ప్రతిసారి చూపుతూనే ఉన్నాం చెబుతూనే ఉన్నా కానీ ఈ అధికారులు కావచ్చు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ కి సంబంధించిన వాళ్ళు కావచ్చు లోకల్ గా ఉన్న తొమ్మిది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న శ్రీ మేడ వెంకట మల్లికార్జున్ రెడ్డి గారు కావచ్చు అధికారులు కావచ్చు బీసీ హాస్టల్స్ ఎస్టి హాస్టల్స్ ఎస్సీ హాస్టల్స్ బాలికల హాస్టల్ సంబంధించిన హాస్టల్లో పరిశీలించడం పిల్లల సమస్యలు తెలుసుకోవడం కానీ పిల్లలకు సమస్యలు ఉన్నాయా లేదా అని తెలుసుకోవాల్సిన ప్రయత్నం కూడా చేయడం లేదు దయచేసి అధికారులు కావచ్చు అధికారంలో ఉన్న పార్టీ నాయకులు కావచ్చు ఎమ్మెల్యే కావచ్చు వీరందరూ కూడా హాస్టల్స్ కి వెళ్లి పరిశీలించి వాళ్లకు ఏవైతే సమస్యలు ఉన్నాయో అవి వీలుయినంత తొందరగా తీర్చాలని నా మనవి అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే ఏ నాయకుడైనా కూడా బీసీలు అంటే వెన్నుముక అని ఒక ఆయన అంటారు అంటే బీసీలు అంటే బ్యాక్ బోన్ అంటారు కానీ వీళ్లు అధికారంలోకి వచ్చినాక బీసీల వెన్నుముక బీసీల బ్యాక్ బోన్ విరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు కాబట్టి దయచేసి ఇప్పటికైనా అధికారులు కావచ్చు నాయకులు కావచ్చు ఎమ్మెల్యే కావచ్చు కల్లు తెరవండి కళ్ళు తెరిచి బీసీల సమస్యలు బీసీ విద్యార్థుల సమస్యలు ఎస్సీ ఎస్టీ సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు యువమోర్చా నాయకులు పి సూర్యచంద్ర ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నా మెగా డిఎస్సీ ఎక్కడ?

**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ విడుదల చేయాలని కోరుతూ నిరుద్యోగ జేఏసీ, అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ల వద్ద నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇవ్వడం జరిగిందని గురువారం కడప మహావీర్ సర్కిల్ నుండి కడప కలెక్టరేట్ వరుకు నిరుద్యోగుల ర్యాలీ నిర్వహించి వినూత్న రీతిలో మెడకు వురితాళ్లు బిగిగించి ఉద్యోగాలు ఇవ్వకుంటే ఆత్మహత్యలే శరణ్యమని అని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సిద్దిక్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముడియం. చిన్ని, వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర లో ప్రతిపక్షంలో వున్నప్పుడు అధికారంలోకి వస్తే ఏటా జాబ్ క్యాలెండర్,ఏటా డిఎస్సీ నిర్వహిస్తానని హామీ ఇచ్చి తీరా అధికారం లోకి వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాల ఏడు నెలలు అవుతున్న ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయలేదు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతున్నది అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు,రాష్ట్రాలకు,గల్ఫ్ లాంటి దేశాలకు వలసలు పోతున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 54 వేల పోస్టుల ఖాళీగా ఉన్నాయని పార్లమెంటు లో చెబుతుంటే ఇక్కడ మంత్రులు మాత్రం అవగాహన లేకుండా అర్థరహితంగా తక్కువ మొత్తడులో ఖాళీలు చూపుతున్నారు అన్నారు. దారుణం ఏమిటంటే చదువు సంధ్యా రాని భోత్సా సత్యనారాయణ చదువుకున్న వాళ్ళ ఎక్కువ అవ్వడం వల్లే నిరుద్యోగులు పెరుగుతున్నారు అని చెప్పడం దారులణం అన్నారు. రాష్ట్రంలో 25,000 పోస్టుల లో డిఎస్సీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఉద్యోగాలు ఇవ్వమని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం నియంత పాలనాలాగ నిర్భందాలతో ఉద్యమాలను అణచివేసే పరిస్థితి చేస్తున్నది అన్నారు. ఇదే తరహాలో పక్క రాష్ట్రంలో నియంతలగా వ్యవహరించిన ప్రభుత్వాన్ని నిరుద్యోగులు సాగనంపారు అన్నారు. అదే తరహాలో ఇక్కడ కూడా రానున్న మూడు నెలలలో ఎన్నికలు రాబోతున్నాయి అని ఇక్కడ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వకుంటే ఇక్కడ కూడా అదే పరిస్థితి నెలకొంటుంది అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు షాకీర్ డిఎం ఓబులేసు నిరుద్యోగ జేఏసీ నాయకులు నవీన్ కుమార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# సెంట్రల్ బొలే వార్డ్ పనులను పరిశీలన

## -మునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి మునిసిపల్ చైర్మన్ డా వి వరప్రసాద్ మునిసిపల్ కమిషనర్ వివి నరసింహ రెడ్డితో కలిసి పట్టణంలోని మెయిన్ రోడ్డు నందు జరుగుతున్న సెంట్రల్ బొలే వార్డ్ పనులను పరిశీలించారు .ప్రజలు ఇబ్బంది పడకుండా పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా సెంట్రల్ బొలే వార్డ్ పనులు జరుగుతున్న ప్రాంతంలో యు.జి.డి.మ్యాన్ హెూల్స్ మూతలు పూడి పోకుండా సిబ్బంది చూసుకోవాలన్నారు.అనంతరం మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో బాగంగా పాత జూనియర్ కాలేజి నందలి ధ్యాన్ చంద్ క్రీడా మైదానంలో జరుగుతున్న కబడ్డీ,కోకో క్రీడా పోటీలను ప్రారంభించారు.



# తాగునీటి సమస్యపై ఖాళీ బిందెలతో నిరసన

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం 3వ వార్డు వైన్ షాప్ ఎదురు వీధి నందు గడిచిన ఆరు నెలల కాలంగా తాగునీటి సమస్యను జరుపుకుంటున్నామని,దీనిపై అధికారులు స్పందించడం లేదని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా దీనిపై గురువారం వార్డు సచివాలయం ఎదుట సమస్యను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు. అలాగే ఖాళీ బిందెలతో సిబ్బంది వైఖరిని ఎండగట్టారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ తాము తాగునీటి సమస్యపై అనేక పర్యాయాలు సంబంధించిన సచివాలయం సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా పది రోజులు ఒక పర్యాయం తాగునీటిని వదులుతున్నారని,దీంతో చాలీచా లని నీరు సరిపోక ట్యాంకర్లు ద్వారా కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు.

అంతేకాకుండా చీకటిపడితే వీధిలో తిరగాలంటే భయమేస్తుం దన్నారు.పిచ్చి మొక్కలు,గడ్డి ఏపుగా పెరగడంతో పాములు,హానికరమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉండటంపైన రాక పోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి పరిష్కరించాలని,వీధిలో పరిసరాలను శుభ్రం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళావతమ్మ, అమరావతి, సుమిత్ర,నాగమణి,సుమలత, కిరణ్మయి, రెడ్డెమ్మ,ఈశ్వరమ్మ, ధనమ్మ,జరీనా, రేణుక,సుధారాణి, యశోద,గాయత్రి, వెంకటరమణ,ఆదిమూర్తి, సహదేవ,అమర, రత్నాకర్ స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్

**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్

**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం

**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి

**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ

**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522




# రానున్నది టిడిపి ప్రభుత్వమే

## -మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** రానున్నది టిడిపి ప్రభుత్వమే అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. గురువారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 43వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 29వవార్డు బంగారయ్య కొట్టాలు, వసంతపేట వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. రానున్న టిడిపి ప్రభుత్వంలో మహిళలను అన్ని రంగాలలో రాణిస్తాం సంపన్నులను చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు జింక రామకృష్ణ, పట్టుపోగుల మధుసూదన్, ఉమ్మడిశెట్టి రోహన్ కుమార్, వాసవి బాబు, కుంటుమల్ల రంగస్వామి, సింగనమల్ల ఆంజనేయులు, శీలా రమణయ్య, వెంకటసుబ్బయ్య, మేరువ సుబ్బయ్య, జింకా రాజశేఖర్, ఉమ్మడిశెట్టి చౌడయ్య, వద్ది రమణ, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, సోమా బాలయ్య, తలారి పుల్లయ్య, పాములేటి నరసింహులు, యర్రన్న, నాయకులు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, పల్లా శంకర్ నారాయణ, చీమల రాజశేఖరరెడ్డి, బోనం గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలికిన షాజహాన్ బాషా

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బెంగళూరు టిడిపి ఫోరం ఏర్పాటు చేసిన సమావేశానికి విచ్చేస్తున్న నేపథ్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి గురువారం విమానాశ్రయం నందు మాజీ ఎమ్మెల్యే,మదనపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు షాజహాన్ బాషా అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ అధినేత తనను ఎంతగానో ఆప్యాయంగా పలకరించారన్నారు.పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని,వచ్చే శాసనసభ ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించినట్లు తెలిపారు.రాజకీయాల్లో ఎంతో హుందాతనం కలిగిన నాయకుడు చంద్రబాబు అని షాజహాన్ బాషా కొనియాడారు.



# నేడు గుర్రంకొండ మండలంలో కేంద్ర ప్రత్యేక అధికారి పర్యటన

## - డిపిఓ ఎం.ధనలక్ష్మి వెల్లడి

**గుర్రంకొండ,మేజర్ న్యూస్ :** వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం పరిశీలనలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారి ప్రకాష్ కిచ్ లు నేడు అనగా (శుక్రవారం) గుర్రంకొండ మండలంలో పర్యటించను న్నట్లు అన్నమయ్య జిల్లా డిపిఓ మరియు వికసిత్ భారత్ జిల్లా నోడల్ ఆఫీసర్ ధనలక్ష్మి పేర్కొన్నారు.ఇందులో భాగంగా గురువారం ఆయనకు రాకకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఏర్పాటు చేసే స్టాల్స్ ను ఆయన పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు విజయ వంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. డీపీఓ వెంట ఏడీ జయరాజ్,గుర్రంకొండ ఎంపీడీవో శ్రీనివాసులు,ఈఓఆర్డీ బ్రహ్మానంద రెడ్డి,ఎంపీపీ సీతమ్మ తదితరులు ఉన్నారు. అనంతరం చిన్నమండెం మండలం, టి.సాకి బండ, మల్లూరులో చెత్తతో సంపద సృష్టి కేంద్రాలను పరిశీలించారు.చెత్త సేకరణ నిర్వహించి తద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నారు.దీని ద్వారా వచ్చే ఆదాయం తో క్లాప్ మిత్రలకు వేతనాలు చెల్లించాల న్నారు. అవసరమైన రైతులకు వర్మి కంపోస్టును విక్రయించి ఆదాయాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో చిన్నమండెం ఈఓఆర్డీ పవన్ కుమార్,టీ.సాకిబండ ఇన్చార్జ్ నరేష్,మల్లూరు పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.



## నేడు జగనన్నకు చెపుదాం

**- హాజరుకానున్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీవో**

**- ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** నేడు మండల కేంద్రమైన దువ్వూరు లోని మండలం పరిషత్ కార్యాలయం నందు జగనన్నకు చెపుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. గురువారము ఆయన ఎంపీపీ కార్యాలయంలో జయచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న చెబుదాం కార్యక్రమం నేడు శుక్రవారం దువ్వూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయరామరాజు, శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, మ్మలమడుగు ఆర్డిఓ శ్రీనివాసులు, మండలంలోని అధికారులు పాల్గొంటారని తెలిపారు .కావున ప్రజలు, వైసీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు హాజరుకావాలని జయచంద్రారెడ్డి తెలిపారు.

## ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసే పథకాలు అమలు చేయొద్దు

**- ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆటో కార్మికుల పొట్ట కొట్టే పథకాలు అమలు చేయొద్దని ప్రభుత్వానికి ఆటో యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.గురువారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక,తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారన్నారు.దీంతో అక్కడ ఆటో కార్మికులు పరిస్థితి స్థితి దయనీయంగా మారిందన్నారు.ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జనవరి 1 నుండి రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రచారం జరుగుతోందన్నారు.ఇది పూర్తిగా ఆటో కార్మికుల దెబ్బతీసే పథకమేనన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల కుటుంబాలు ఆటో రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్నాయన్నారు.ఇప్పుడు ఈ పథకం తీసుకొస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో కార్మికులకు మద్దతుగా ఈ నిరసనకు సంఘీభావం తెలిపిన సిపిఐ నాయకులు కృష్ణప్ప,సాంబశివ,ఏపీ వాల్మీకి సంఘం అధ్యక్షులు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ నిర్ణయాలతో ఆటో రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారి పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు.పెట్రోల్,డీజిల్ ధరలతో పాటు ట్యాక్సులు విపరీతంగా పెంచారని,దీనికి తోడు ఇప్పుడు ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని తీసుకొస్తే మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఆటో కార్మికుల పరిస్థితి మారుతుందన్నారు.కావున ఈ పథకం అమలుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.లేని యెడల ఆటో కార్మికులతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రెడ్డి బాషా,శ్రీరాములు,గంగులప్ప,రోషన్ బాబు,బాలాజీ,సర్దార్, కుమార్,రెడ్డప్ప,శ్రీనివాసులు,వెంకటేష్,ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో జగనన్న కాలనీ లో గృహప్రవేశం

**లింగాల మేజర్ న్యూస్:**లింగాల మండలంలోని లింగాల గ్రామంలో జగనన్న కాలనీలో గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కడప పార్లమెంటరీ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణమ్మ కలసి జగనన్న కాలనీ లో పి.శివ నారాయణమ్మ అనే మహిళ గృహ ప్రవేశం చేశారు. నూతన ఇండ్లు నిర్మించుకున్న శివ నారాయణమ్మ కుటుంబాన్ని ఆశీర్వదించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించిన సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణమ్మ శివ నారాయణమ్మ కుటుంబ సభ్యులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినిరు పేద కుటుంబం ఇల్లు నిర్మించుకోవాలని జగనన్న సంకల్పం అని అదే బాట తాము నడుస్తున్నామని వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలు పేదలకు ఇచ్చి, దేశంలోనే అత్యధిక సంక్షేమ ఇస్తున్న రాష్ట్రంగా నిలిచిందని గ్రామం అభివృద్ధికి ప్రజలకు తానుఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ఆయన అన్నారు.



# ఏపీ బీసీ హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఏకగ్రీవం

**- వచ్చే ఎన్నికల్లో బిసిలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీలకే మద్దతిస్తాం**

**- బీసీహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీ బీసీ హక్కుల పోరాట సమితి నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగినేని గోవిందు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అధ్యక్షతన ప్రకటిస్తూ నియామక పత్రాలు అందజేశారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కొత్తూరి చిన్నరెడ్డెప్ప, రాయలసీమ కార్యదర్శి చెన్నం వెంకట్రమణ,మైనార్టీ సహాయ కార్యదర్శిగా కె.అమానుల్లా,అన్నమయ్య జిల్లా గౌరవ సలహాదారు ఎస్.కరామత్,రాజంపేట పార్లమెంటు యూత్ కార్యదర్శి గాదెం నారాయణ స్వామి,ఉపాధ్యక్షులు మేకల లక్ష్మి నారాయణ,మదనపల్లి డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మేకల రెడ్డిరాజు,మదనపల్లె డివిజన్ సహాయ కార్య దర్శులుగా పి.నాగయ్య,డి.మల్లికార్జున, మేకల మనోహర్, కొయ్యూరు శ్రీనివాసులు,మదనపల్లి యూత్ కార్యదర్శి కొత్తూరి చందు, మదనపల్లి సహాయ కార్యదర్శులుగా మేకల చంద్రశేఖర్,జి.భగవాన్ లతో పాటు పలువురిని నియ మించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా దామాషా పద్ధతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేకుంటే తామే స్వతంత్ర అభ్యర్థులను నిలబెడతామని ప్రకటించారు.బీసీలకు రాజ్యాధికారంతోనే ఆర్థికంగా,రాజకీయంగా,విద్యాపరంగా,ఉపాధి ఉద్యోగాల కల్పనలోనూ అవకాశాలు దక్కుతాయని ఆ దిశగా తమ ప్రయత్నం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు,రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య,కంటి పరీక్ష శిబిరాల నిర్వహణలో మదనపల్లె లయన్స్ క్లబ్ సరికొత్త చరిత్ర

**- ఆసుపత్రిలో రోగులకు నిత్య అన్నదానం**

**- సేవా కార్యక్రమాల్లో అగ్రపథాన నిలవడం గర్వకారణం**

**- అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి**

మదనపల్లె,మేజర్ న్యూస్ : అంధత్వ నివారణ కోసం మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాశ్వత ప్రాజెక్టులో భాగంగా నిరంతరం ఉచిత కంటి పరీక్ష శిబిరాలు,క్యాట్రాక్ట్ సర్జరీలు నిర్వహించడంలో దూసుకు పోతోంది.మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి బాధ్యతలు చేపట్టిన అనంతరం లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసి అవసరమైన వారికి అపన్న హస్తం అందిస్తూ కంటి వెలుగులు ప్రసాదించటంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.ఈ నేపథ్యంలో 2022 - 23 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో 78 క్లబ్బుల జాబితాలో మదనపల్లె లయన్స్ క్లబ్ మొదటి స్థానంలో నిలిచి గత రికార్డులను బద్దలు కొట్టింది.అంతేకాకుండా అన్ని క్లబ్బులలోనూ మదనపల్లె క్లబ్ అధ్యక్షులు ప్రథమ స్థానంలో నిలపడం పట్ల ఆయన పనితీరును అందరు ప్రశంసించారు.తరచుగా కంటి శిబిరాలు నిర్వహించటం అవసరమైన వారికి ఉచిత శస్త్ర చికిత్సలు చేయడానికి మరింత ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ క్రమంలో 2023 జనవరి నెల నుండి డిసెంబర్ వరకు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి అందులో 15,060 మందికి స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించారు.అలాగే కంటి లో శుక్లము ఉన్న వారిని గుర్తించి 960 మందికి ఉచిత క్యాట్రాక్ట్ సర్జరీలు చేశారు.అలాగే 5,025 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణి చేయడం జరిగింది.కంటి పరీక్షల కోసం మరియు శస్త్ర చికిత్స లు కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు ఏడాది పొడవునా మధ్యాహ్నం ఉచిత భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు.గ్రామీణ రైతులకు ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న పశు సంపద సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ ఏడాదిలో పెద్దఎత్తున 10 పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.అందులో సుమారు 16 వేల వివిధ రకాల పశు సంపదకు సంబంధించి పరీక్షలు,మందులు,వైద్య సేవలు అందించారు.అలాగే లక్షలాది రూపాయల మందులను పాడి రైతులకు పంపిణీ చేశారు.అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్యశాలల్లో రక్తపు నిల్వల కొరతను అధిగమించడానికి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి గత ఏడాది 2 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించారు.2024 జనవరి నెలలో ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తపు నిల్వలను భర్తీ చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరిగిందని లయిన్స్ క్లబ్ అధ్యక్షులు భాస్కరాచారి తెలిపారు.మరోవైపు విద్యను బోధించే ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను గౌరవించడం



జరుగుతొందని వివరించారు.అలాగే విద్యార్థులను విద్యతో పాటు క్రీడలలోను రాణించే విధంగా ప్రోత్సహించడానికి వారికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నా మన్నారు.అదేవిధంగా తల్లిదండ్రులకు దూరమై ప్రత్యేక ఆశ్రమాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభించే సమయంలో గ్రామీణ విద్యార్థులు డ్రాప్ అవుట్స్ కాకుండా బడికి పంపాలన్న సదుద్దేశంతో వారికి అవసరమైన స్టేషనరీని అందిస్తూ అక్షరాస్యతను పెంపొందించడం జరుగుతొందని వెల్లడించారు.2024 నూతన సంవత్సరంలోనూ లయన్స్ క్లబ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ అందరి మన్నలను అందుకుంటామనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## జగనన్న చెబుదాం కార్యక్రమం రద్దు

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం రద్దు అయినట్లు మండల తహసిల్దార్ రమాకుమారి పేర్కొన్నారు. తహసిల్దార్ రమకుమారి మాట్లాడుతూ నేడు శుక్రవారం జరగాల్సిన కార్యక్రమం జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆదేశాల మేరకు మండల స్థాయి జెకేసి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా అధికారులందరికీ తెలియజేయడం జరిగిందని రమణకుమారి తెలిపారు.

## రోడ్లకు మరమ్మతులు



**వల్లూరు మేజర్ న్యూస్:** ఆదినిమ్మాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మిట్టపల్లి, గాలివారిపల్లి ఆదినిమ్మాయపల్లి గ్రామాల్లో కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సొంత నిధులతో రోడ్లు పైన ఉన్న కంపచెట్లను తొలగించి రోడ్లకు మరమ్మతులు చేశారు, ఇందులో స్మశాన వాటిక రైతులు పంట పొలాలకు వెళ్లే రోడ్లపైన వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చేశారు, పనులు చేయడం పట్ల ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను అభినందించారు, ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, ఆర్కే యువసేన యువసేన ప్రెసిడెంట్ వల్లెపు రాజా, గ్రామ ప్రజలు తదితరులు పాలుగోన్నారు.

# అభాగ్యుడికి అంత్యక్రియలు నిర్వహన



**కాశినాయన, మేజర్ న్యూస్:** మానవసేవే మాధవసేవ అంటూ కొండంత మానవత్వాన్ని చాటినటువంటి వివేకానంద సేవా సంస్థ ఈ ఆధునిక ప్రపంచంలో మానవత్వమే అంతరించిపోయింది ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు మానవత్వం ఇంకా ఉంది అని చెప్పడంలో ఇంకా ఆనందంగా ఉంది అయినవాళ్ళు ఆదరించలేదు..కడ చూపు కూడా రాలేదు.. అక్కున చేర్చుకుని ఆదరించి అండగా నిలిచింది వివేకానంద సేవాశ్రమం.. వివరాలిలా ఉన్నాయి..మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపంలోని సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో తీరుతున్న గుర్రయ్య (70) అనే అభాగ్యుడికి వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు అంత్యక్రియలు నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం గుర్రయ్య తన బిడ్డలు ఆదరించటం లేదని వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ని ఆశ్రయం కల్పించమని వేడుకున్నాడు. ఆయన గుర్రయ్య ను ఆదుకుని ఆశ్రయం కల్పించాడు. గుర్రయ్య గురువారం మృతి చెందడతో సేవాశ్రమం నిర్వాహకురాలు ముత్తుముల రామతులసి ఓబులాపురం వెల్ఫేర్ అసిస్టెంట్ మనోజ్, సంస్థ ప్రతినిధులు పీరారెడ్డి, గుర్రప్ప లతో కలిసి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

## 2వ వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**- టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణా రెడ్డి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని రెండవ వార్డు నందు రాష్ట్ర అభివృద్ధికి బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణా రెడ్డి తెలిపారు.గురువారం వార్డులో పర్యటించి టిడిపి మరియు జనసేన పార్టీల సమిష్టి నాయకత్వంలో భవిష్యత్తు గ్యారెంటీ వాగ్దానాలను ఇవ్వడం జరుగుతోందని వివరించడం జరిగింది.ఈ సందర్భంగా యర్రబల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అందరికీ ఏడాదికి ఒక్కొక్కరికి 15వేల రూపాయలు చొప్పున తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఆడబిడ్డ నిధి నుంచి 15 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు,ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,నిరుద్యోగులకు నెలకు 3వేల రూపాయల నిరుద్యోగ భృతి,బీసీల రక్షణ చట్టం తీసుకు రావడంతో టిడిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఇలా అనేక సంక్షేమ పథకాలతో ఐదేళ్లలో ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంగా టిడిపి – జనసేన ప్రభుత్వం భవిష్యత్తు గ్యారెంటీని ఇస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెండవ వార్డు టీడీపీ నాయకులు బాబు నాయుడు,రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి సభ్యుడు మంగళ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..




**నిమ్మనపల్లి మేజర్ న్యూస్** :నిమ్మనపల్లె జడ్పీ హై స్కూల్ తెలుగు పాఠశాల నందు 1985. 86 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఈ సంవత్సరం నాటికి అయ్యా రంగాలలో ఫలితాలు సాధించి ఉపాధ్యాయులుగా ఇంజనీర్లుగా రాజకీయపరంగా వ్యవసాయపరంగా వ్యాపార పరంగాణంలో స్థిరపడిన పాత విద్యార్థులు విద్యార్థులు గురువారం స్థానిక జడ్పీ హై స్కూల్ తెలుగు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశంలో నిమ్మనపల్లి మండలం ముస్తూరు పంచాయతీ గుడ్ రెడ్డి గారి పల్లె చెందిన విద్యార్థి హరినాథ్ రెడ్డిని పాత విద్యార్థిని ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తోటి విద్యార్థినీ విద్యార్థులు హరినాథ్ రెడ్డి ఉపాధ్యాయులు రామ ఉపాధ్యాయులు జై య శ్రీ ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ హరినాథ్ రెడ్డి ఎంతో స్థాయికి ఎదిగి ఈరోజు ఇంజనీర్ గా అమెరికాలో స్థిరపడ్డాడు తను చదివిన పాఠశాల కోసం పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలతో జడ్పీ హైస్కూల్ పాఠశాలకు 3 లక్షల రూపాయలు ఆర్థికంగా అందజేశారని అవసరం ఉన్నట్లయితే పాఠశాల అభివృద్ధి కోసం సహకారాలు అందిస్తారని ఆయన తెలిపారు పాఠశాల విద్యార్థుల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సహకారం అందించాలని వారు తెలిపారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈరోజు ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు కలిసి ఒక చోట చేరడం ఒకే చోట చదువుకున్న విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులను ఇంజనీరింగ్ గాను రాజకీయ వేపార వ్యవసాయ రంగంలోనూ ఉన్నవారు ఇదే పాఠశాలకే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో 85 86 సంవత్సరాల పూర్వ విద్యార్థులు టీచర్ రాము టీచర్ బాలాజీ టీచర్ హరినాథ్ రెడ్డి టీచర్ భాస్కర్ టీచర్ విజయ్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయురాలు జయశ్రీ, జ్యోతి శ్రీవాణి, కరుణ,మహేష్ రెడ్డి శివప్రసాద్, నవాజ్,మోహన శ్రీనివాసులు,హుస్సేన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీ ఖాన్ ఉపాధ్యాయులు వెంకట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు

**-సొంత ఖర్చులతో సాయినాథ్ శర్మ..-నాగయ్య పల్లె గ్రామ ప్రజలు హర్షం..**

**కమలాపురం మేజర్ న్యూస్:**ప్రభుత్వ నిధుల ద్వారా మరమ్మతులు చేయాల్సిన రోడ్డు పనులకు ప్రజా సేవకుడు టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ సొంత ఖర్చులతో చేసి చూపించారు, కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం నాగాయపల్లె శివాలయం (నీరుకోన)కు వెళ్లే రెండు కిలోమీటర్ల రోడ్డు గుంతల మయంగా ఉండడంతో మరమ్మతులు చేయించారు. భక్తులకు అవసరమైన పనులు చేసినందుకు సాయినాథ్ శర్మను అభినందనలతో ముంచెత్తారు మండల ప్రజలు, ఈ మార్గం గుండా గుంతలు కంపచెట్లు పెరిగి మరమ్మతులు చేయకపోవడంతో ఈ దారిలోని శివాలయంలోని శివుడిని దర్శించుకునేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని సాయినాథ్ శర్మ అభిమానులు తెలపడంతో భక్తులు ఇబ్బందులు తీర్చాలని నాగాయపల్ల మాధవరెడ్డి, రాళ్లపల్లి బాలకృష్ణారెడ్డి కి సూచించారు, అప్పటికప్పుడే టిప్పర్లతో గ్రావెల్ మట్టిని తొలి ట్రాక్టర్ డోజర్ల ద్వారా రోడ్డును చదరం చేశారు, దీంతో ఈ రోడ్డు కూడా వెళ్లే భక్తులకు పూర్తిస్థాయిలో ఇబ్బందులు తొలిగి పోయాయి, దైవ దర్శనం చేసుకునేందుకు ప్రజలకు మంచి రోడ్డు సౌకర్యం కల్పించినందుకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు,



## బాధితులకు న్యాయం చేయాలి

**- బాధితులతో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆందోళన**




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం ,అంగళ్లు పం చాయతీ 628 సర్వే నెంబర్లు నేషనల్ హైవేకు ఇంటి స్థలాలు కోల్పోయిన బాధితులకు సత్వరం న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు డిమాండ్ చేశారు.గురువారం బాధితులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం ఆర్డిఓ మురళికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ అంగళ్ల పంచాయతీ 628 సర్వే నెంబరులో నాలుగు ఎకరాల మూడు సెంట్లు 2006 సంవత్సరంలో ప్రభుత్వం దాదాపు 75 మందికి ఇంటి స్థలాలు కేటాయించి,పట్టాలు ఇచ్చారని తెలిపారు.లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి ఎలాంటి సౌకర్యాలు చేయకపోగా ఇల్లు నిర్మాణం కోసం ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం నుంచి అందలేదని ఇళ్ళు నిర్మించుకోవడానికి త్రాగు నీరు, రోడ్డు సౌకర్యం, వీధిలైట్ల సౌకర్యం లేకపోవడంతో లబ్ధిదారులు కొంతమంది పునాదులు వేశారని తెలిపారు.ప్రస్తుతం నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని,దాదాపు 20 మంది ఇంటి స్థలాలు హైవే రోడ్డుకు పోయాయిని,పునాదులు కూడా పూడ్చేశారని రోడ్డు నిర్మాణ పనులు వేస్టేజ్ పక్కనున్న ఇంటి స్థలాల్లో వేసి ఇల్లు నిర్మించుకోవడానికి వీలు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.ఇంటి స్థలాలు కోల్పోతున్న పేదలకు నష్ట పరిహారం చెల్లించాలని,ఇంటి స్థలాలు కోల్పోయిన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబశివ,మురళి,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్,వాసు,ఇంటి స్థలాలు కోల్పోయిన బాధితులు పాల్గొన్నారు.

## పోషణ ఆహారం, ఉపాధి పుట్టగొడుగుల పెంపకం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు మండలంలో అనంతరాజుపేట డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఉద్యాన కళాశాల యస్ సి కార్పోరేషన్ సబ్ ప్లాన్ ప్రాజెక్టు లో భాగంగా రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె మండలాలకు సంబంధించిన వై కోట, తిరుగుడు పల్లె, అరుంధతి వాడ, వెంకట రెడ్డి పల్లి గ్రామాల రైతులకు పుట్టగొడుగుల పెంపకమునకు సంబంధించిన పనిముట్లను కెమికల్స్ ను డాక్టర్ టి జానకిరామ్ వైస్ ఛాన్సలర్ ఉద్యాన వనాలు విశ్వవిద్యాలయం వారి చేతులు మీదుగా అందజేశారు.కార్బెండిజమ్, వేపనూనె మలాథియాన్ పుట్టగొడుగులు స్పాన్, ముష్ ప్లేట్లను, స్ప్రేయర్ హెూస్ పైప్, పాలిథిన్ కవర్లు, తొడుక్కుని కొడవల్లు, బకెట్స్,టబ్స్, ట్రై ఫార్మేలిన్ తదితర పనిముట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ అసోసియేషన్ టీమ్ డాక్టర్ కె. గోపాల్ మాట్లాడుతూ పుట్ట గొడుగులు పెంపకం ద్వారా ఉపాధి, ఆరోగ్యం పొందవచ్చునని ఇచ్చిన ఇన్పుట్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి శ్రీనివాసులు రిజిస్ట్రార్ డాక్టర్ నారంనాయుడు, డైరెక్టర్ ఆఫ్ రిసర్స్ డాక్టర్ కరుణశ్రీ, డైరెక్టర్ ఆఫ్ ఎక్సటేషన్ డాక్టర్ కె టి రమణ, ప్రధాన శాస్త్ర వేత్త, డాక్టర్ సి హెచ్ రూత్, ప్రొఫెసర్ ప్లాంట్, పాదాలజీ, యస్ సి సబ్ ప్లాన్ ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ కె అరుణా దయం, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాదాలజీ ఉద్యాన కళాశాల ఆచార్యులు విద్యార్థునీ విద్యార్థులు ఉద్యాన పరిశోధన శాస్త్ర వేత్తలు బోధనేతర సిబ్బంది అలాగే వెంకట రెడ్డి పల్లి కె శివ కుమార్,యన్ బుజ్జయ్య, యన్ వెంకటరమణ,చాపల వెంకటయ్య,కె సుబ్బరాయుడు, యం వెంకట లక్షుమ్మ, తది తర రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం ఉద్యాన కళాశాల అనంత రాజుపేట ఆచార్యులు తో బోధనేతర సిబ్బంది తో వైఎస్ చాన్స్ లర్ డాక్టర్ టి జానకి రామ్ అకాడమీ పరిశోధన పీ జీ రిసర్స్ విషయాలు గురించి చర్చించారు.కళాశాల ఆచార్యులందరికి విద్యార్థులకు, రైతులకు ఉపయోగ పడే రీతిలో అంకితభావంతో పనిచేయగలరని సూచించారు.కళాశాల అసోసియేషన్ ఆచార్యులును అభినందించారు .

## వైభవంగా రామాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట..

**వల్లూరు మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన వల్లూరులోని రామాలయంలో నూతనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా. కలిశాలు, హెూమాలు తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, శుక్రవారం జరిగే నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు ఏర్పాట్లను చూశారు.



## ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ పోటీలకు ఏర్పాట్లు

**కమలాపురం మేజర్ న్యూస్:**ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు గాను గురువారం నియోజకవర్గమైన కమలాపురంలో మైదానాన్ని చదును చేశారు. నియోజకవర్గ కేంద్రమైన సి.ఎస్.ఐ టౌన్ చర్చి గ్రౌండ్ ను శుభ్రం చేశారు ట్రాక్టర్ డోజర్ ద్వారా క్రికెట్ ఆడేందుకు అనువుగా తీర్చిదిద్దారు గ్రామ మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్రాక్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు ఆహ్వానించడం జరుగుతుంది ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపిన మేరకు నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు మైదానాన్ని సిద్ధం చేశారు. ఈ మైదానం పనులను జడ్పిటిసి సుమిత్ర ,రాజశేఖర్ రెడ్డి తమ సొంత నిధులతో ఏర్పాటు చేశారు మైదానం పనులను పర్యవేక్షించారు.



## మాడిశెట్టి వెంకట రమణయ్య జన్మదిన వేడుకలు

**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల కి చెందిన మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వైకాపా పార్టీ సీనియర్ నాయకుడు మాడిశెట్టి వెంకట రమణయ్య 80 వ జన్మదిన వేడుకలను ఆయన కుమారులు సతీష్,నరేంద్ర స్థానిక అమ్మ వారి శాల కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పాల్గొని ప్రసంగించారు.ముందుక ఆయనతో కుటుంబ సభ్యులు కేకు కట్ చేపించరు.అనంతరం వారు మాట్లాడుతూ వెంకట సుబ్బయ్య 18 సంవత్సరాలు గా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ ఎంతో సేవలు అందించారు అని అంతే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు అని,ఆయన పాటశాల లకు కాలనీ లకు ఉచితంగా స్థలాలను ఇవడమే కాకుండా పాటశాల లో మౌలిక సదుపాయాలు కల్పించారు అని,ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు.అనంతరం వెంకట రమణయ్య ను మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ దుష్యల వలతో సన్మానించారు.అనంతరం విందు భోజనం ఏర్పాటు చేసి ఆయన జన్మదిన సందర్భంగా ఆయన కుమారులు సతీశ్ కుమార్ శెట్టి ,నరేంద్ర శెట్టి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికీ జ్ఞాపికలను అందజేశారు

